

## మరోసారి ముఖ్యమంత్రి కాబోతున్న జగనన్న

- తాటిపర్తిని కలిసి ఓటింగ్ సరళి వివరించిన ఎంపీపీ దొంతా


RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
మే : 15 బుధవారం సంపుటి : 28 సంచిక : 119


# రాష్ట్రంలో సంక్షేమ గాలి వీచింది

- ఉప్పెనలా పొంగిన వైసీపీ సానుకూల ఓటింగ్
- సంక్షేమ ప్రభుత్వానికి అండగా నిలిచిన ఓటర్లు

అగ్ని న్యూస్, గిద్దలూరు: రాష్ట్ర వ్యాప్తంగా ఈనెల 13న జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఓటు వేసేందుకు ఉత్సాహంగా కదం తొక్కిన ప్రజానీకం ముఖ్యంగా మహిళలు, వృద్ధులను చూస్తే వైకాపా సంక్షేమ పథకాలను సమర్పించినట్లు కనిపించిందని గిద్దలూరు వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి కేపీ నాగార్జున రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన ముఖ్య నాయకులతో పోలింగ్ సరళి పై సమీక్ష నిర్వహించారు.ఎన్నడూ లేని విధంగా ఉప్పెనలా పెరిగిన ఓటింగ్ శాతం వైకాపాకు కలిసి వస్తుంది అని స్పష్టం చేశారు.ఓటింగ్ శాతంలో మహిళలే పై మెట్టు లో ఉన్నారని



చెప్పారు.మహిళలంతా వైసీపీకే మొగ్గు చూపారు అని ధీమా వ్యక్తం చేశారు.నవరత్నాల పథకాలను గ్రామ, వార్డు సచివాలయాలు వాలంటీర్ల వ్యవస్థ ద్వారా ఇంటి గుమ్మం వద్దకే ప్రభుత్వం అందిస్తున్న ప్రభుత్వం మరోసారి అధికారంలోకి రావాలని ప్రజలు భావిస్తున్నారు అని అన్నారు.రాష్ట్రంలో పోలింగ్ సరళిని పరిశీలిస్తే మహిళలు, గ్రామీణ ప్రాంత ప్రజలు పెద్ద ఎత్తున తరలి వచ్చారని,సంక్షేమ అభివృద్ధి పథకాలు విద్య, వైద్యం,వ్యవసాయం పారిశ్రామిక

2 లో

# ఆదరించిన ఓటరు మహాశయులకు నమస్సులు

- కృతజ్ఞతలు తెలిపిన అన్నా




అగ్ని న్యూస్,మార్కాపురం: విశ్వసనీయత... విధేయత... కృతజ్ఞత... అను త్రిగుణాల ప్రాతిపదికన ప్రజాసేవలో కొనసాగాలని సుమారు రెండు దశాబ్దాల కిందట రంగ ప్రవేశం చేశానని మార్కాపురం వైయస్సార్ కాంగ్రెసుపార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి అన్నా రాంబాబు అన్నారు. 13 వ తేదీ జరిగిన ఓటింగ్ సరళి పై మంగళ వారం పట్టణంలోని ఆయన స్వగృహంలో ముఖ్య నాయకులతో సమావేశం అయ్యారు.ఈ సందర్భంగా ఆయన ఓటు వేసి ఆశీస్సులు అందించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. అన్నా మాట్లాడుతూ రాజకీయాల్లో అడు గిడిన తర్వాత ఈ నిడివి కాలంలో ఎదురైన ఆటుపోట్లను సైతం ఎదురొడ్డి ఎదర్కొన్నానే తప్పా ఎక్కడా కూడా వాటిని తప్పించునే ప్రయత్నం చేయ లేదు అని స్పష్టం చేశారు.ఆ క్రమంలో తప్పులు అంతకన్నా చేయనేలేదు అని ధీమాగా చెప్పారు.అందుకు ఫలితంగా కష్టనష్టాలనే చవిచూడాల్సి వచ్చినా... అయినా వాటిని భరించి భగవంతునికి భక్తి తో ప్రార్థన చేశాను తప్పా... ఒక ఆశయంతో రాజకీయ రంగంలో అడుగిడినందున ఆశలు మాత్రం పెంచుకోలేదు అని అన్నారు. ఈ ఎన్నికల్లో తన పట్ల ఆదరాభిమానాలు చూపించి గెలిపించాలని కృషి చేసిన వారందరికీ అందుబాటులో ఉంటూ, వారికి అండగా ఉంటామని అన్నారు.

2 లో

# మానవత్వం చాటుకున్న తాటిపర్తి చంద్రశేఖర్

- శభాష్ తాటిపర్తి అంటున్న ఓటర్లు







2 లో

## మరోసారి ముఖ్యమంత్రి కాబోతున్న జగనన్న

**మొదటి పేజీ తరువాయి**

అగ్ని న్యూస్,యర్రగొండపాలెం:ఎన్నికలలో కసితీరా ఓటు వేసిన మండల ప్రజలకు ఎంపీపీ దొంత కిరణ్ గౌడ్ తో పాటు నాయకులుకృతజ్ఞతాభినందనలు తెలిపారు. ఎన్నడూ లేని విధంగా మండలంలో 80 శాతం పైచిలుకు ఓటు నమోదు జరిగిందని జూన్ 4న ఇది మరో పులివెందుల వలె రాష్ట్ర ప్రజలకు తెలుస్తుందన్నారు. అలాగే రాష్ట్రంలో సైతం గ్రామాలలో ఓటు శాతం పెరిగింది అంటే అర్థంజగనన్న చేపట్టిన సంక్షేమ పథకాలే అన్నారు. తప్పనిసరిగా రాష్ట్రంలో జగన్ అన్న ఎర్రగొండపాలెం లో చంద్రశేఖర్ అన్న గెలుపొందడంతోపాటు తిరిగి సంక్షేమ రథసారధిగా పేరుగాంచిన జగనన్న ప్రభుత్వం ఏర్పాటు జరగనున్నదని ఆయన తెలియజేశారు. అభ్యర్థి చంద్రశేఖర్ ను ఆయన అభినందించారు.

## రాష్ట్రంలో సంక్షేమ గాలి వీచింది

**మొదటి పేజీ తరువాయి**

రంగాలలో విప్లవాత్మక సంస్కరణలు,సుపరిపాలనతో బీసీ, ఎస్సీ, ఎస్టీ మైనారిటీలు అగ్రవర్ణ పేదలు సాధికారత దిశగా అడుగులు వేస్తున్నారని అన్నారు.ఇంటింటి అభివృద్ధి మరింతగా కొనసాగాలని ఆకాంక్షిస్తూ ఓట్లు వేసేందుకు స్వచ్ఛందంగా వచ్చారని,ప్రభుత్వ సానుకూలత సునామీలా ఓటెత్తిందని రాజకీయ పరిశీలకులు విశ్లేషిస్తున్నారని కేపీ నాగార్జున రెడ్డి అన్నారు.

## మానవత్వం చాటుకున్న తాటిపర్తి చంద్రశేఖర్

**మొదటి పేజీ తరువాయి**

అగ్ని న్యూస్,యర్రగొండపాలెం: యర్రగొండపాలెం లోని జడ్ పి హైస్కూల్ లోని 22 వ పోలింగ్ బూత్ లో యర్రగొండపాలెం వై సీ పీ అభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖర్ తన ఓటు హక్కును వినియోగించుకుని పోలింగ్ బూత్ లో నుండి వస్తుండగా అక్కడ ఉన్న ఓ మహిళ స్పృహతప్పి పడిపోవడం కనిపించింది. తక్షణమే ఆ మహిళను అక్కడే ఉన్న రూములో తిసుకెల్లి కూర్చో బెట్టగా విషయం తెలిసిన తాటిపర్తి చంద్రశేఖర్, ఆ మహిళకు వైద్య సహాయం అందేలా చూశారు.తానే స్వయంగా అక్కడి మెడికల్ అధికారులను పిలిచి బీపీ చెక్ చేయించి గ్లూకోజ్ వాటర్ అందించి ఆ మహిళ కాస్త కోలుకున్న తర్వాత తనతో మాట్లాడి వచ్చిన ఓటర్లకు నమస్కరించుకుంటు పోతుండగా అక్కడిఓటర్లు శభాష్ తాటిపర్తిచంద్రశేఖర్ అన్న అని కొనియాడారు



## పోలింగ్ సరళిని సమీక్షించిన ముత్తుముల

అగ్ని న్యూస్,గిద్దలూరు: నియోజకవర్గం లోని ఆరు మండలాల తెదేపా శ్రేణులతో మంగళవారం తెదేపా అభ్యర్థి ముత్తుముల అశోక్ రెడ్డి పోలింగ్ సరళిని సమీక్షించారు. సమీక్ష అనంతరం ప్రజలు మార్పును కోరుకుంటున్నారని, తాను భారీ మెజారిటీతో గెలవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆరు మండలాల నుండి తెదేపా శ్రేణులు భారీగా పాల్గొన్నారు. తెదేపా శ్రేణులు అశోక్ రెడ్డికి ముందస్తుగా శుభాకాంక్షలు తెలియజేశారు.

## నియోజకవర్గ ప్రజలకు ధన్యవాదాలు తెలిపిన ఎమ్మెల్యే అభ్యర్థి కే పి



అగ్ని న్యూస్,గిద్దలూరు: నియోజకవర్గ వాసులకు, ప్రజలకు ఎమ్మెల్యే అభ్యర్థి కే పి నాగార్జున రెడ్డి ధన్యవాదాలు తెలిపారు.ఎన్నికల ప్రచారంలో మండు వేసవిని సైతం లెక్క చేయకుండా అన్ని వేళల్లో మీరు అందించిన ప్రోత్సాహం,సహకారం, మద్దతు, ఆశీర్వాదాలకు మీ అందరికీ నా హృదయపూర్వక ధన్యవాదాలు అని మీ కష్ట సుఖాలలో మీ కుటుంబ సభ్యుడిగా ప్రతీ క్షణం మీకు అండగా ఉంటానని ప్రతిజ్ఞ చేస్తున్నట్లు పేర్కొన్నారు.



## సుబ్బరాయుడు వర్ధంతి సందర్భంగా అల్పాహార విందు

అగ్ని న్యూస్,యర్రగొండపాలెం: యర్రగొండపాలెం వాస్తవ్యులు, ఫారెస్ట్ గార్డ్ చేకూరి సుబ్బరాయుడు 2వ వర్ధంతి సందర్భంగా ఎర్రగొండపాలెం లోని సన్ జో మానసిక వికలాంగుల ఆశ్రమంలో మంగళవారం సాయంత్రం అల్పాహార విందు ఏర్పాటు చేసారు. బొరుగుల ఉగ్గాని, బజ్జీ, స్వీట్స్ దివ్యాంగులందరికీ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఆశ్రమంలోని ఆశ్రమ నిర్వాహకులు ఫ్రాన్సిస్, దివ్యాంగులు సుబ్బరాయుడు ఆత్మ శాంతికై ప్రార్థన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుబ్బరాయుడు కుమారుడు శేఖర్, కోడలు అనురాధ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## నియోజకవర్గ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపిన కే పి సోదరి



అగ్ని న్యూస్,గిద్దలూరు:వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కేపీ నాగార్జున రెడ్డి సోదరి కేపీ పద్మావతిని మంగళవారం వారి కార్యాలయంలో గిద్దలూరు మండలం ముండ్లపాడు వైసీపీ నేతలు కలిశారు. పార్టీ కోసం పని చేసిన ప్రతిఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమం లో ముండ్లపాడు వైసీపీ నేతలు పాల్గొన్నారు.

## కేపీ కి ముందస్తు శుభాకాంక్షలు తెలియజేసిన వైసీపీ శ్రేణులు



అగ్ని న్యూస్,గిద్దలూరు: నియోజకవర్గంలోని ఆరు మండలాల వైసీపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి మంగళవారం గిద్దలూరు వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కుందూరు నాగార్జున రెడ్డి సోమవారం జరిగిన పోలింగ్ సరళి గురించి సమీక్షించారు.ఏ పంచాయతీ నుంచి ఎంత మెజారిటీ, పోలింగ్ శాతం వారితో చర్చించారు. సమీక్ష అనంతరం ప్రజలు వరుసగా మూడోసారి గిద్దలూరు నియోజకవర్గంలో వైసీపీ జెండా ఎగరేసెందుకు సిద్ధంగా ఉన్నారని,భారీ మెజారిటీతో గెలవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఆరు మండలాల నుండి వైసీపీ నాయకులు,కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా వైసీపీ నాయకులు, కార్యకర్తలు నాగార్జున రెడ్డికి ముందస్తుగా శుభాకాంక్షలు తెలియజేసారు.





# గెలుపుపై ఎవరి ధీమా వారిదే ..!

- లెక్కలు కడుతూ తల మునకలైన నేతలు..!!

- వచ్చే నెల నాలుగు దాకా తప్పని టెన్షన్

(అగ్ని న్యూస్, మార్కాపురం) మార్కాపురం నియోజకవర్గంలో ఎన్నికల వేడి పతాక స్థాయికి వెళ్లి ఫలితాలు ఎలా ఉంటుందో అని జుట్టు పీక్కుంటున్నారు.ఎవరు గెలవబోతున్నారు ? ఏ వర్గం ఎలా ఓట్లు వేసింది?ఏ గ్రామంలో ఎవరు ఎడ్జ్ లో ఉంటారు ?ఇదే ఇప్పుడు ఎక్కడచూసినా ఏడతెరిపి లేని చర్చ.మార్కాపురం నియోజకవర్గంలో మార్కాపురం పట్టణంతో పాటు మార్కాపురం మండలం, తర్లుపాడు, కొనకనమిట్ల, పొదిలి మండలాలు ఉన్నాయి. దాదాపు రెండు లక్షల 20వేల ఓట్లు ఉన్నాయి. నియోజకవర్గంలో 84% ఓట్లు పోలయ్యాయి. ఇంత భారీ స్థాయిలో ఓట్లు పోల్ కావడం ఇదే ప్రథమం. మహిళలు, వృద్ధులు క్యూ కట్టి ఓట్లు వేశారని ఇది తమకు సానుకూలమైన ధోరణితో ఉందని అధికార వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వర్గాలు లెక్కలు కడుతున్నాయి. అయితే టిడిపి నాయకులు మాత్రం అధికార పార్టీ ఆగడాల మీద కోపం తో, జగన్ సర్కార్ను ఓడించాలనే కక్షతో మహిళలు ఓట్లు వేశారంటూ లెక్కలు కడుతున్నారు.ఇలా ఎవరి లెక్కల ం వారు కట్టుకుంటూ గెలుపు గుర్రాలు మావి అంటూ ఆశల పల్లకిలో ఊరేగుతున్నారు. ఇలా వచ్చే నెల నాలుగు వరక ం ఈ ఆశల పల్లకి కొనసాగాల్సిందే. మార్కాపురం పట్టణంలో హోరాహోరీ పోరు సాగడంతో పాటు నాలుగైదు ప్రాంతాల్లో గొడవలు చేసుకోవడం గమనించాల్సిన విషయం. ఇక పట్టణంలో సాంప్రదాయ బద్ధంగా టిడిపికి మెజార్టీ వచ్చే అవకాశం ఉన్నది, అయితే ఈ ఎన్నికల్లో అలా జరిగిందా లేదా అనే మీమాంస విశ్లేషకులను, నాయకులను తాలుస్తున్న అంశం. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అన్నా రాంబాబు, ఆర్యవైశ్య సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి కావడంతో ఆ సామాజిక వర్గ ఓట్లు కాస్త వైసీపీకి అనుకూలంగా ఉంటాయి అనేది ఒక వాదన. అదే జరిగితే టిడిపికి పట్టణంలో మెజార్టీ వచ్చే అవకాశాలు దాదాపు ఉండకపోవచ్చని రాజకీయ విశ్లేషకులు లెక్కలు కడుతున్నారు. దీంతో వందైనా, వెయ్యిఐన అది 5000 అయినా రాంబాబుకి పట్టణ ఓటర్లు మెజార్టీ ఇస్తారనేది పలు రాజకీయ నాయకుల లెక్క. ఇక మార్కాపురం మండలం గత ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి బలమైన ఓటు బ్యాంకు నిచ్చింది. ఈసారి కూడా తమకు 2000 నుండి 3000 దాకా మెజార్టీ వస్తుందని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వర్గాలు భావిస్తున్నాయి, కాగా ఈ మండలం నుండి ఈసారి టిడిపికి 2000 ఓట్లు మెజార్టీ వస్తుందని టిడిపి నాయకులు లెక్కలు కడుతున్నారు. ఇందుకు కారణంగా పలు గ్రామాల్లో వారికి వచ్చే ఓటింగ్ సరళి అంచనాలు చేస్తున్నారు. ఇక తర్లుపాడు మండలంలో ఎన్నికల నోటిఫికేషన్ దగ్గర నుండి అటు ఇటుగా నువ్వా నేనా అన్నట్లు సాగుతుందని టిడిపికి ఎడ్జి ఉంటుందని భావిస్తూ వచ్చారు. బుడ్డపల్లి, సూరేపల్లి, కేతగుడిపి వండి గ్రామాల్లో టిడిపికి అత్యధిక ఓట్లు పోలయ్యాయి అని దాంతో 2000 మెజార్టీ మండలంలో టిడిపి మూటకట్టుకుంటుందని కొందరి అభిప్రాయం. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాత్రం పదిహేను వందల ఓట్ల మెజార్టీ కచ్చితంగా వైఎస్ఆర్ సీపీకే వస్తుందని భావిస్తున్నారు.ఇక కొనకనమిట్ల మండలం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి సానుకూలంగా ఓటింగ్ ఉంటుందని అందరూ భావించారు, కాగా ఇక్కడ ఒక సామాజిక వర్గం వైసీపీకి కాస్త దూరంగా ఉన్నది అనే పుకార్లు లేచాయి, అయితే ఆ పుకార్లాన్ని వట్టిదేనని వైసీపీకి కచ్చితంగా 3,000 ఓటింగ్ మెజార్టీ ఉంటుందని స్థానిక నాయకులు స్పష్టం చేస్తున్నారు. ఇక్కడ టీడీపీ మాకే రెండు వేల మెజారిటీ వస్తుంది అని లెక్కలు కడుతున్నారు. చివరగా పొదిలి మండలంలో వైసీపీకి సానుకూలమైన వాతావరణం, పొదిలి పట్టణంలో టిడిపికి సానుకూలమైన వాతావరణం ఉంటుందని, మొత్తం మీద 1000 నుంచి 2000 వైసీపీకి మెజార్టీ ఉండవచ్చని విశ్లేషకులు భావిస్తున్నారు. వైసిపి నాయకులు మాత్రం మూడు వేలకు పైచిలుకు ఓట్లు మెజార్టీ తమకు ఉంటుందని విశ్వాసం వ్యక్తం చేస్తుండగా, టిడిపి నాయకులు పొదిలి పట్టణంలో భారీగా టిడిపికి మెజార్టీ వస్తుందని, మండల ఓట్లను దాటి 2000 వరకు టిడిపికే ఓట్లు మెజార్టీగా ఉంటాయని లెక్కలు కడుతున్నారు.ఎటొచ్చి గెలుపుపక్కా మాదే అని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ భావిస్తోంది.టీడీపీ మాత్రం వంద ఓట్ల మెజార్టీతో అయిన మేమే గెలుస్తున్నాం అని ధీమాగా ఉంది.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో : అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

# మధ్యవర్తిత్వం ద్వారా డబ్బు సమయం ఆదా అవుతాయి




అగ్ని న్యూస్, గిద్దలూరు: మధ్యవర్తిత్వం ద్వారా డబ్బు సమయం ఆదా అవుతాయని అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి బి.మేరీ సారా ధానమ్మ తెలిపారు. ఏ పి న్యాయ సేవాధికారసంస్థ ఆదేశాల ప్రకారం గిద్దలూరు మండల న్యాయ సేవాధికారసంస్థ ఆధ్వర్యంలో కోర్ట్ ఆవరణలో అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి బి.మేరీ సారా దానమ్మ అధ్యక్షతన గిద్దలూరు బార్ అసోసియేషన్ లోని న్యాయవాదులకు మధ్యవర్తిత్వము (మీడియేషన్) పై మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తి మధ్యవర్తిత్వము యొక్క ప్రాముఖ్యత ను వివరిస్తూ ప్రస్తుత సమాజంలో ఉన్న కేసులను,సమస్యలను పరిష్కరించుకోవటానికి మధ్యవర్తిత్వము ఎంతో దోహదపడుతుందని తెలియజేసారు.కక్షిదారులు తమ కేసులను సున్నితంగా పరిష్కరించుకొనటానికి మధ్యవర్తిత్వ మార్గమును ఎంచుకొని తద్వారా తమ విలువైన సమయమును ఆదా చేసుకోవడమే కాకుండా ఖర్చులను తగ్గించుకోవచ్చని తెలియజేసారు.కుటుంబ సభ్యుల మధ్య ఉన్న చిన్న సమస్యలను, వివాదాలను సత్వరమే పరిష్కరించుకోవడానికి అందరూ కలిసి పోయి ,తిరిగి ప్రశాంత జీవనం కొనసాగించటానికి ఈ మధ్యవర్తిత్వ మార్గము ఎంతో దోహదపడుతుందని న్యాయమూర్తి తెలియజేసారు.కోర్ట్ కేసులలో కూడా 89 సి పి సి ఈ ప్రత్యమ్నాయం తెలియజేస్తుందని జడ్జి తెలియజేసారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ సెక్రటరీ ఉదయగిరి మల్లిఖార్జున, ప్యానల్ న్యాయవాది కె.రవి ప్రకాష్ బాబు,సీనియర్ మరియు జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

# గిద్దలూరు నియోజకవర్గంలో 84 శాతం పోలింగ్

అగ్ని న్యూస్, గిద్దలూరు: గిద్దలూరు నియోజకవర్గంలో 84.37 శాతం ఓట్లు పోల్ అయ్యాయి. నియోజకవర్గంలోని అర్ధవీడు మండలం లో మొత్తం 28,386 మంది ఓటర్లు ఉండగా,25,047 మంది ఓటింగ్ లో పాల్గొన్నారు. కంభం మండలం లో 38,152 మంది ఓటర్లు ఉండగా,31865 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.బేస్తవారపేట మండలం లో 41,238 మంది ఓటర్లు ఉండగా,35,032 మంది ఓట్లు వేశారు.రాచర్ల మండలం లో 28,607 మంది ఓటర్లు ఉండగా,24570 మంది ఓటర్లు తమఓటు హక్కును వినియోగించుకున్నారు. గిద్దలూరు మండలం లో మొత్తం 39611 మంది ఓటర్లు ఉండగా, వీరిలో 34,488 మంది ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకున్నారు. గిద్దలూరు పట్టణంలో 30,399 మంది ఓటర్లు ఉండగా,23,491 మంది ఓట్లు వేశారు. కొమరోలు మండలంలో మొత్తం 33,317 మంది ఓటర్లు ఉండగా,27,746 మంది ఓటు వేసినట్లు ఎన్నికల అధికారులు తెలిపారు.










ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో : అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి కేవలం 499/- మాత్రమే only soft copy

Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)